“వన్ నో ట్రంప్.”
“నో బిడ్.”
“త్రీ స్పేడ్స్.”
“నో బిడ్.”
“ఫోర్ నో ట్రంప్స్.”
“నో బిడ్.”
“ఫయివ్ హార్ట్స్.”
“నో బిడ్.”
“సెవెన్ స్పేడ్స్.”

రంగారావు కళావరు పది ఆడేసు. జస్టిస్ జగన్నాథం పద్దెమిది పాయింట్ల డమ్మీ చెయ్యి టేబిల్ మీద పరుస్తూ, అయిదు స్పేడ్ ముక్కల్ని చూపించి పార్ట్నర్ని అడిగాడు.

“ఎలా ఉంది?”

“థాంక్యూ పార్ట్నర్,” అంది మిసెస్ జగన్నాథం.

బేరర్ ట్రే తీసుకు వచ్చాడు. ట్రేలో అప్పుడే వచ్చిన ఉత్తరాలు ఉన్నాయి. జస్టిస్ జగన్నాథం గబగబా అన్నిటమీద దస్తూరీ చూసి ఒక కవరు తీసి చింపాడు.

“ఎక్కణ్ణుంచి?” మిసెస్ జగన్నాథం అడిగింది.

“ముందు నీ గ్రాండ్ స్లామ్ కానియ్ చెప్తాను.”

“ఏం పరవాలేదు చెప్పు.”

“ఆడేటప్పుడు ఇతర్ని పట్టించుకుంటే నీకు బ్రిడ్జి వచ్చినట్టే.”

జస్టిస్ జగన్నాథం నవ్వేడు. ఆయన బ్రిడ్జిలో ఆరితేరిన ఆటగాడు. మిసెస్ జగన్నాథం కొంతకాలం క్రితమే నేర్చుకోడం ప్రారంభించింది. క్లబ్బులో ఆడాలని ఆవిడకి సరదా. అయితే అది అంత తేలికయిన విషయం కాదు. బ్రిడ్జి ఆటగాళ్ళు ఏం చెయ్యమన్నా చేస్తారుగాని స్నేహితులు కానీ, ఎవరు కానీ తప్పు ఆట ఆడితే మటుకు విసర్జించకుండా ఉండలేరు. నేర్చుకునే వాళ్ళతో ఆడడం చాలా మందికి ఇష్టం ఉండదు. కొత్తగా నేర్చుకునే రోజుల్లో వాళ్ళుపడే భయం, సందేహం ఏ కొద్ది మందికో గాని జ్ఞాపకం ఉండదు. జ్ఞాపకం ఉన్న వాళ్ళల్లో కూడా ఒక రకం మనస్తత్వం అలవడినట్టు కనిపిస్తుంది. ఒకప్పుడు వాళ్ళకి ఎంత నొచ్చుకున్నా, తాము ఒగ్గి నేర్చుకున్నాము కాబట్టి కొత్తగా నేర్చుకొనే వాళ్ళు కూడా అదే విధంగా నెగ్గుకుని రావలసిందే! ఏమయినా మిసెస్ జగన్నాథం క్లబ్బులో బ్రిడ్జి ఆడడానికి ధైర్యం చెయ్య లేదు. ఇంటిదగ్గర స్నేహితుల్లో ఆడడంతో ప్రారంభం చేసింది. రంగారావూ, ఆయన భార్యా కూడా ఆట నేర్చుకుంటున్న వాళ్ళే. అందుచేత రోజూ రంగారావు ఇంట్లోనో, జడ్జీగారి ఇంట్లోనో ఆట సాగుతుంది జస్టిస్ జగన్నాథం ఎవరెవరు ఎప్పుడు తప్పు ఆడేరో విడమర్చి చెప్పి, ఎలా ఆడాలో నేర్పుతాడు.

“పోనీలే,” మిసెస్ జగన్నాథం కోపం అభినయించి ఆటలో పడిపోయింది.

జస్టిస్ జగన్నాథం టేబిల్ వదిలి దూరంగా కిటికీ దగ్గిర ఉన్న సోఫాలో కూర్చుని ఉత్తరం చదవడం ప్రారంభించాడు.

“స్లామ్ నెగ్గాం,” సంతోషంగా అరిచింది మిసెస్ జగన్నాథం.

“అంతే కాదు. దాంతో సెకండ్ రబ్బర్ కూడా గెలిచాం.” స్కోరు షీట్ మీద అంకెల్ని కూడుతూ మిసెస్ రంగారావు అంది.

“డబ్బులోతే పోయింది, దాని విలువకి టీ అయినా తాగుదాం.” అన్నాడు రంగారావు ట్రేలో కేక్ తీసుకుంటూ.

“పదహారు పాయింట్లు! ఇలా అయితే మనం ఆస్తులు అమ్ముకో వలసిందే,” అంది మిసెస్ రంగారావు.

వాళ్ళు పాయింటుకి ఇరవై నయా పైసల చొప్పున ఆడేవాళ్ళు. అది స్వల్పం అని మిసెస్ రంగారావు అభిప్రాయం. జడ్జిగారు మాత్రం దాన్ని పెంచడానికి ససేమిరా ఒప్పుకోరు. ఇరవై నయా పైసలవరకూ అయితే పరవాలేదు. అంతకుమించితే జూదం చట్టవిరుద్ధం అని ఆయన అంతరాత్మ ఘోషిస్తుంది.

టీ కలుపుతున్న మిసెస్ జగన్నాథానికి ఉత్తరం విషయం జ్ఞాపకం వచ్చింది.


“ఉత్తరం ఎక్కణ్ణుంచి జగన్,” ఆమె అడిగింది.

“నిర్మల రాసింది”

“ఏమిటి విశేషాలు?”

# ఉద్యోగం

సి. రామచంద్రరావు

"ఎప్పటికోలే. అతనికి ఉద్యోగం చూడమంటుంది."

"పాపం, అంతగా అనుకుంటుంటే సాయం చెయ్యకూడదూ?"

"ఉద్యోగాలు ఇవ్వడానికి నా చేతుల్లో ఉన్నాయా?"

జస్టిస్ జగన్నాథం విసుక్కున్నాడు.

"ఎవరికి ఉద్యోగం?" రంగారావు అడిగాడు.

"వెంకట్ కి." మిసెస్ జగన్నాథం సమాధానం ఇచ్చింది.

"వెంకట్ ఎవరు?"

"మా అల్లుడు, నిర్మల్ మొగుడు."

వాళ్ళ అల్లుడు రాజమండ్రిలో లా ప్రాక్టీసు చేస్తున్నాడని రంగారావుకి తెలుసును, కాని అతని ఫేసు జ్ఞాపకం రాలేదు.

అంటే మా నిర్మల్ మొగుడనే అంటారు.

'నిజంగా కావాలంటే అతనికి ఉద్యోగమే దొరకదా?" అన్నాడు రంగారావు.

"దొరక్క ఇంత తాపత్రయం."

మిసెస్ జగన్నాథం మాటల్లో మొగుడు మీద సాధింపు ఉంది.

"ఇక్కడికి రమ్మనండి చూస్తాను," అన్నాడు రంగారావు.

రంగారావు ఫోర్బ్స్ ఎండ్ మెడిసన్ కంపెనీకి జనరల్ మేనేజరు. అతనూ జగన్నాథం పాతికేళ్ళ క్రితం బార్-ఎట్-లా ఇంగ్లండులో ఒకే 'ఇన్' నుంచి చదువుకున్నారు. జగన్నాథం మూడేళ్ళ క్రితం హైకోర్టుజడ్జి అయి హైదరాబాదు వచ్చినప్పుడు, పాతపరిచయాన్ని పురస్కరించుకొని రంగారావూ భార్యా జడ్జీగారింటికి వెళ్ళేరు. జగన్నాథం దంపతులకీ వాళ్ళకీ బాగా కలిసి స్నేహం వృద్ధిపొందింది.

"థాంక్స్ రంగా," అన్నాడు జస్టిస్ జగన్నాథం. ఉద్యోగం వేయించాలని ఉంటే నీతో ఎప్పుడో సంప్రదించేవాణ్ణి. వెంకట్ ఉద్యోగం చెయ్యడం నాకిష్టం లేదు.'

"ఏం?" అన్నాడు రంగారావు.

"అతను లాయరుగా పైకివొస్తాడని నా నమ్మకం."

"అయితే లానీ అంటి పెట్టుకుని ఉండనీ రంగా. ఉద్యోగాలుచేసే మన సంపాదించేదెంత, దాచేదెంత?"

రంగారావు మాటల్లో తన ఉద్యోగం గురించి తృప్తి సగర్వంగా దాక్కుని ఉంది. అతనికి నెలకి అయిదు వేల రూపాయల జీతం వొస్తుంది. కారూ, ఇల్లూ కంపెనీదే. ఇది కాక బోలెడు బోనసు.

"డబ్బుమాటా సరేరంగా. వెంకట్ లాంటి వాడు ఆఫీసుబల్లముందు కూచుని కాగితాల మీద సంతకాలుచేస్తూ కాలం గడిపేయడం అన్యాయం."

"యువర్ లార్డ్‌షిప్‌కి మా ఉద్యోగాల మీద సరయిన అభిప్రాయం ఉన్నట్టు లేదు," రంగారావు నవ్వేడు.

'సారీ. రంగా." అన్నాడు జస్టిస్ జగన్నాథం. "అన్ని ఉద్యోగాల గురించీ నే ననడం లేదు మన పలుకుబడి ఉపయోగించి వేయించిన ఉద్యోగాల్లో అంతకంటే ఏం పని వుంటుంది?"

"నిజమే" అన్నాడు రంగారావు.

"మన పలుకుబడి వల్ల వచ్చిందని జీతం ఇవ్వడం మానెయ్యరుకదా,"

మిసెస్ జగన్నాథం అడ్డు తగిలింది. ఆమె మాటలో వ్యంగ్యం జస్టిస్ జగన్నాథాన్ని చికాకు పెట్టింది.

"జీతం, జీతం" అన్నాడు.

"అంతేకాదు. ఎయిర్ కండిషన్డ్ ఆఫీసూ, విదేశాల్లో విహారాలూ, ఇంకా ఏమిటి రంగా?"

రంగారావు వైపు చూసింది మిసెస్ జగన్నాథం.

ఫోర్బ్స్ ఎండ్ మెడిసన్ కంపెనీకి ఎయిర్ కండిషన్డ్ ఆఫీసులున్నాయి. ఏడాదికొకసారి కంపెనీ ఖర్చుమీద భార్యాపిల్లలతో సహా రంగారావు ఊటీయో, కాశ్మీరో, ముస్సోరియో ఏదో విలాస స్థలానికి వెళుతూ ఉంటాడు. మూడేళ్ళకొకసారి ఆరునెలపాటు విదేశాల్లో సెలవు గడపడానికి కంపెనీ ఖర్చు భరిస్తుంది. ఇంకా ఇటువంటి సౌకర్యాలెన్నో కంపెనీ అతనికి కల్పిస్తుంది.

రంగారావు మాట్లాడలేదు. చిరునవ్వు నవ్వేడు.

"నీ అల్లుడికి మొదటే జనరల్ మేనేజర్ ఉద్యోగం వేయించేస్తావా ఏమిటి?" అన్నాడు జస్టిస్ జగన్నాథం.

"సుళువు తెలుసుకుంటే వేయించలేదా?" నవ్వేడు రంగారావు.

"అసిస్టెంటుకిమాత్రం ఏమంత తక్కువ రాదుగా" అంది మిసెస్ జగన్నాథం.

అది నిజమే. బ్రిటిష్ పద్ధతుల్లో నడిచే కంపెనీలకి రెండు గ్రేడులు ఉంటాయి. కవెనెంటెడ్ గ్రేడ్‌లో ఆఫీసరుగానే తీసుకుంటారు. అన్‌కవెనెంటెడ్ గ్రేడ్‌లో గుమాస్తాలూ వాళ్ళూ ఉంటారు. అసిస్టెంట్ కవెనెంటెడ్ ఆఫీసరు దగ్గర దగ్గర వెయ్యి రూపాయల జీతం వస్తుంది. జనరల్ మేనేజరుకి మూడేళ్ళకొకసారి విదేశాలలో సెలవు ఇస్తే అసిస్టెంటుకి అయిదేళ్ళకొకసారి ఇస్తారు. అలాగే అన్ని సౌకర్యాలూను.

"వెంకట్ ఇప్పుడే అంత సంపాదించలేకపోవచ్చు కాని ముందు ముందు ఉద్యోగాల్లో ఎవరూ సంపాదించలేనంత సంపాదిస్తాడు. నా మాట నమ్ము. ఈ విషయాల్లో కాస్తో కూస్తో అనుభవం ఉన్నవాణ్ణి" అన్నాడు జస్టిస్ జగన్నాథం.

"సంపాదించగలిగిందే ఆ మహాపట్నంలో" అంది మిసెస్ జగన్నాథం.



# ★ ఉద్యోగం ★

వా 'ఏం అక్కడమాత్రం సంపాదించినట్లు లేరా?" అడిగాడు జస్టిస్ జగన్నాథం.

"సుశీ చెప్పిందికూడా నిజమే' అన్నాడు రంగారావు. "అక్కడ అభివృద్ధికి ఏమంత అవకాశం ఉంటుంది? హైకోర్టుకి వొచ్చెయ్యకూడదూ'?"

"కొంతకాలం ఆగివస్తాడు."

"ఏం?"

"ఇప్పుడిప్పుడే అక్కడ పేరు సంపాదించుకుంటున్నాడు. ఇంకొక రెండు మూడేళ్లు ఉండి దాన్ని స్థిరం చేసుకుంటే హైకోర్టుకొచ్చిన తర్వాత ఆ వైపు పనంతా తనకే వస్తుంది."

"నీ పిచ్చినమ్మకమే నీకు" అంది మిసెస్ జగన్నాథం. మొదటిసారి వెంకటరమణని చూసినప్పుడే జగన్నాథానికి అతని సామర్థ్యంలో నమ్మకం కుదిరింది. అప్పుడు జగన్నాథం రాజమండ్రీలో డిస్ట్రిక్టు ఎండ్ సెషన్స్ జడ్జీగా ఉండేవాడు. వెంకటరమణ తన సమక్షంలో ముద్దాయి తరఫున లాయరుగా వాదించాడు. ఖూనీకేసు. పల్లెటూళ్లో రెండుపక్షాలమధ్య కక్షలు. ముద్దాయి ముగ్గురి మనుష్యుల్ని నిష్కారణంగా పొట్టని పెట్టుకున్నాడని ప్రాసిక్యూషన్ కేసు. ఉరిశిక్ష తప్పితే అదృష్టమే అనుకున్నారంతా. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కి సహాయం చెయ్యడానికి హేమాహేమీలయిన లాయర్లు. ప్రాసిక్యూషన్ కేసు చాలా కట్టుదిట్టంగా తయారుచేశారు. అయితే "సుప్రీసరు" తెలిగ్గా వొదిలేరకంకాదని అందరికీ గట్టినమ్మకం.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముద్దాయిమీద ఆరోపణలు ముగించినతరవాత వెంకటరమణ తన క్లయింటుతరఫున వాదించడానికి లేచి కోర్టంతా ప్రతిధ్వనించేలా ముద్దాయి నిర్దోషి అని ఉద్ఘాటించాడు. ప్రాసిక్యూషన్ కేసు అబద్ధాలపుట్ట అన్నాడు. న్యాయాన్ని ఉద్ధరించడానికి ఏర్పాటయిన పబ్లిక్ ప్రాసిక్యూటరు పోలీసులు తెచ్చిన ప్రతికేసూ గెలవడమే ఆశయంగా పెట్టుకుని నిజానిజాలు కప్పిపుచ్చడం శోచనీయం అన్నాడు.

జడ్జీలు పెద్దగొంతుకలకీ అభినయాలకీ మోసపోరు, మోసపోకూడదు. మనస్సు ఏంచెప్పినా, న్యాయసూత్రాలప్రకారం సాక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని కేసు విచారణచేసి తీర్పు చెప్పాలి. వెంకటరమణ అరుపులూ, ఆరోపణలూ కేసు విచారణకి చాంద. దాన్ని సాధ్యమైనంత త్వరగా మర్చిపోయి నేరానికీ చట్టసూత్రాల అన్వయానికి ఇరుపక్షాలలాయర్ల వ్యాఖ్యానంవైపు దృష్టి మరిపింపటానికి తొందరపడ్డాడు జగన్నాథం.

ముద్దాయి ఆత్మసంరక్షణకోసం ముగ్గురి ప్రాణాలు తీయవలసి వచ్చిందని వెంకటరమణవాదం. దెబ్బలాట జరిగినచోటుకి వెళ్ళి ప్రతివిషయాన్నీ అతను శల్యపరీక్ష చేశాడు. కప్పారము చెప్పుకున్నాడు. నీటికాలవ దగ్గర కాపలాకాస్తున్న ముద్దాయిని కింద భూమి ఖామందులు గట్టుతీసెయ్యమని అడగడం, ముద్దాయి నిరాకరించడం, కోపంతో రెచ్చిపోయి రెండోపక్షంవాళ్లు కత్తులు తీసుకుని ముద్దాయిమీదపడడం, ముద్దాయి కర్రతో వాళ్లని ఎదుర్కోవడం, ఆ దెబ్బలాటలో ముగ్గురిప్రాణాలుపోవడం — అంతా ఎలా జరిగిఉంటుందో కోర్టు హాలులో చేసి చూపించాడు. ముద్దాయికితగిలిన దెబ్బలన్నీ వెనకనుంచి కొట్టినవే అని నిరూపించాడు. ప్రాణాలు రక్షించుకోడానికి కర్ర ఉపయోగించక తప్పలేదన్నాడు.

వెంకటరమణ ఏకాగ్రత, అతనిరీతిలో తీక్ష్ణత, అతనిమాటల్లో శక్తి జగన్నాథాన్ని ఆకర్షించాయి. లాయరుగా వెంకటరమణకి మంచి భవిష్యత్తు ఉందనుకున్నాడు.

"నా అభిప్రాయం మార్చుకోవలసిన అవసరం ఇంతవరకూ రాలేదు." అన్నాడు జస్టిస్ జగన్నాథం.

"ఇప్పటిమాటసరే, ముందు పరిస్థితి ఏమిటి?" అంది మిసెస్ జగన్నాథం.

"నీకూతుర్ని పెళ్లాడాడు కాబట్టి నీకింత సందేహంసుశీ! ముందుముందు అతనిప్రాక్టీసు ఇంకా బాగుంటుంది."

"సాంబశివయ్యగారేమన్నారో జ్ఞాపకం ఉందా?"

జస్టిస్ జగన్నాథానికి సాంబశివయ్యమీద అనుకోకుండా అకస్మాత్తుగా కోపం వచ్చింది. ఆయన రాజమండ్రిలో డిస్ట్రిక్ట్ జడ్జిగా ఉండేటప్పుడు సాంబశివయ్య పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఉండేవాడు. అప్పుడప్పుడు బ్రిడ్జి ఆడడానికి జగన్నాథం ఇంటికి వొచ్చేవాడు. ఒకసారి ఆట చాలించినతరవాత కబుర్లలో వెంకటరమణవిషయం వొచ్చింది.

"ఆడంబరమేకాని అసలు సత్తువలేదు," అన్నాడు సాంబశివయ్య.

"కుర్రతనం. అదే సర్దుకుపోతుంది." అన్నాడు జగన్నాథం.

"క్షమించాలి. కుర్రతనంలో చెయ్యవలసింది లా పుస్తకాలు చదువుకోడం, సీనియర్ లాయర పద్ధతులు చూసి నేర్చుకోడం. కాని నలుగురు పెద్దకాపుల్నీ, తాగుబోతుల్నీ వెంట పడేసుకుని బజార్లో ప్రగల్భాలు కొట్టడంకాదు," అన్నాడు సాంబశివయ్య.

సాంబశివయ్యమాటల్లో కష్టంఉన్నా, పూర్తిగా నిజం లేకపోలేదు. వెంకటరమణ పద్ధతులు విచిత్రంగా ఉంటాయి. తక్కినలాయర్లకివి రుచించలేదు. దానికి రెండు కారణాలు ఉన్నాయి. మొదటిది: కొత్తగా వృత్తిలో ప్రవేశించినా ఎంతోకాలంగా అక్కడ వేళ్లు పాతుకుపోయిన లాయర్లతో పోటీపడి నెగ్గుకురావడం; కొందరి సంపాదన ఇతనివల్ల క్షీణించింది. రెండవది: వెంకటరమణ నోరు. అతని మనస్సులో తక్కినలాయర్లంతా ప్రబల విరోధులు. కోర్టులో కేసు నడుపుతున్నప్పుడే కాదు, ఇంటా, బయటా బజార్లోనూ, క్లబ్బులోనూ, ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ వాళ్లని విమర్శించి ఖండిస్తేనేకాని అతనికి తృప్తిఉండదు. అక్కడ పేరుపడ్డ లాయర్ల ప్రతిభలో అతనికి కొంచెమైనా నమ్మకం లేదు. ఈ విషయం రహస్యంగా ఉంచడానికి ప్రయత్నించకపోగా, కనిపించిన ప్రతివ్యక్తికీ బోధించి వాళ్ల అభిమానం తనవైపుకి మొగ్గేలాగా ప్రయత్నించాడు. ఇదికాక తనను గురించి ప్రచారం చెయ్యడానికి కొంతమందిని తయారుచేశాడు. రిక్షావాళ్లకీ, బళ్లవాళ్లకీ, బస్సు డ్రైవర్లకీ, కండక్టర్లకీ జీతాలిచ్చి ప్రచారం చేయించుకుంటాని పేరు. కోర్టు వ్యవహారాల్లో రైలు దిగినవాళ్లని తిన్నగా తన దగ్గరకి తీసుకురావడానికి కొందర్ని ఏర్పాటు చేశాడనికూడా అంటారు.

వెంకటరమణవల్ల సాంబశివయ్య ఆదాయం కించిత్తయినా తగ్గలేదు. అయినా తక్కిన లాయర్లతోపాటు తనుకూడా వెంకటరమణ పద్ధతుల్ని నిరసించాడు. అయితే సాంబశివయ్య కోపానికి కారణం వేరేఉంది. వెంకటరమణ హత్యలవంటి పెద్ద క్రిమినల్ కేసుల్లో ప్రాసిక్యూషన్ పక్షానికి వ్యతిరేకంగా పనిచేసి గెలిచేవాడు. నిజానికి ఏ హత్య కేసులోనయినా ప్రాసిక్యూషన్ వైపుకన్న అపరాధి తరఫున కేసు వాదించడం సులభం. ప్రాసిక్యూషన్ ఇతను అపరాధం చేశాడని నిందిస్తుంది; నిరూపించడానికి ప్రయత్నిస్తుంది. నిరూపణ అతి నిర్దుష్టంగా ఉండాలి. ఏమాత్రం సందేహం ఉన్నా కోర్టు అపరాధివైపునే నిలబడుతుంది. ఈ పరిస్థితుల్లో సాంబశివయ్య పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా గెలిచే కేసులు ఎక్కువ ఉండేవికావు. ఉండాలని న్యాయస్థానాలు నడిచే విధానాలు తెలిసినవాళ్లు అనరు. అయితే, వెంకటరమణ ఎదురుగా వాదించిన కేసుల్లో ప్రాసిక్యూషన్ గెలవనప్పుడు సాంబశివయ్య సమర్థతమీద వెంకటరమణ జరిపే దాడికి అంతూపొంతూ ఉండదు. ఈ గెలుపు తన ప్రతిభ చాటుకోడంకోసం వెంకటరమణ ఉపయోగించుకునేవాడు.

వెంకటరమణ సాంబశివయ్యని పెట్టే తికమకలు జ్ఞాపకం వొచ్చి నవ్వుకున్నాడు జస్టిస్ జగన్నాథం.

"పాపం, విస్తమునిష్కి కోపం రావడంలో తప్పులేదు," అనుకున్నాడు.

కాని, సాంబశివయ్య చెప్పినదాన్ని జగన్నాథం పూర్తిగా ఏకీభవించలేదు. వెంకటరమణ అంతో ఇంతో నిదానమైనది కొందన్న మాట నిజమే. కాని ఆ పద్ధతులవల్ల అతను అసమర్థుడని జగన్నాథం నమ్మలేదు. వెంకటరమణలో అటువంటి పాలు ఎక్కువ పుస్తకాలు చదివి కృషి చెయ్యడం కంటె ఇతర పద్ధతులమీద ఎక్కువ ఆధారపడ్డాడు. జగన్నాథం ఉద్దేశంలో ... గా ప్రావీణ్యం సంపాదించడానికి కొలది సివిల్ అభ్యాసి, కాలం. వకీలు వృత్తిలో పాతుకుపోయిన వాళ్ళకి రెండూ నెమ్మది మీద సులభంగా సాధ్యం అవుతాయి వెంకటరమణకూడా కొల్ల మందో లా నిర్ణేతలకి చీటలూ పత్రాలూ కల్పించి వ్యాఖ్యానం చెయ్యాలం. ప్రతివాదనకీ పదికేసులు ఉదహరించి బలపరచడం నేర్చుకుంటాడు అది బ్రహ్మవిద్య కాదు. కాలక్రమాన ముందో వెనకో కాని నేర్పలేని ఏదో ప్రజ్ఞ వెంకటరమణలో ఉంది. అది అతన్ని వృత్తిలో చివరంటా తీసుకుపోతుంది. ఆ నమ్మకం జగన్నాథానికి ఉంది. ప్రతిసారి వెంకటరమణ తన ముందు కేసు వాదించినప్పుడు అది బలపడింది. అయితే, ఆ ప్రజ్ఞ ఏమిటో ఇదమిత్థమని జగన్నాథం నిర్ణయించుకోలేకపోయాడు. సాంబశివయ్యకి విప్పిచెప్పడానికి ప్రయత్నించి విఫలుడయ్యాడు. సాంబశివయ్య జగన్నాథం చెప్పిందంతా విని అన్నాడు.

"మీరు పైపై మెరుగులు చూసి మోసపోతున్నారు."

"మెరుగులే కాదు సాంబశివయ్యగారూ!" అన్నాడు జగన్నాథం "బాగా అర్థమున్నాడు కూడా విన్నాను."

"ఇప్పటికి సుందరమే కాని అదేం కాలం నిలబడదని నా ఉద్దేశం" అన్నాడు సాంబశివయ్య. అక్కడ ఉన్నవాళ్ళంతా ఓన న్నారు. ఆ విషయం ఇప్పుడు మిసెస్ జగన్నాథం గుర్తుకి తెచ్చింది.

"ఇవన్నీ పెళ్ళిముందు ఆలోచించలేకపోయినానా?" అన్నాడు జసిన్ జగన్నాథం.

"తండ్రి కూతురూ కలిసి నామాట పడనిస్తేనా?"

అది నిజం కాదని ఆవిడకి తెలిసినా కోపంతో అంది.

నిర్మల వెంకటరమణని పెళ్ళి చేసుకుంటానని చెప్పినప్పుడు జగన్నాథం, "తొందరపడి చేసుకోవద్దు. బాగా ఆలోచించుకో," అన్నాడు.

వెంకటరమణ తండ్రి రాజమండ్రీ దగ్గర చిన్న పల్లెటూళ్ళో కరణం. పన్నెండేళ్ళు వచ్చేవరకూ వెంకటరమణ అక్కడే వీధి బడిలో చదువుకున్నాడు. తరువాత చదువుకని రాజమండ్రీ వచ్చాడు అక్కడ బి. ఏ. పాసయి వాల్తేరులో లా పరీక్షకి చదివాడు. అతను ఎరిగిన జీవితం, పెరిగిన వాతావరణం నిర్మలకి కొత్త. నిర్మల చిన్నతనం నుంచీ ఇంగ్లీషు స్కూల్లో చదువుకుంది. అయిదేళ్ళప్పుడే కొండగిరి నర్సరీ స్కూల్లో చేరింది. తరవాత లవ్ డేల్ లోనూ, బ్రీక్స్ స్కూల్లోనూ చదివి, ప్రెసిడెన్సీ కాలేజీలో డిగ్రీ కోర్సు చదివింది.

"వెంకటరమణ తెలివయినవాడు, మంచివాడు. కాని పెళ్ళి చేసుకుందుకు చూసుకోవలసినవి ఈ రెండే కాదు." అన్నాడు కూతురితో జగన్నాథం.

"పరవా లేదు," అంది నిర్మల.

మిసెస్ జగన్నాథానికి నిర్మల పెళ్ళి చేసుకుంటాననడమే ప్రబోధనంసమయింది. రెండేళ్ళుగా కూతురు పెళ్ళి వాయిదా వేస్తూంది. త్వరగా చేసుకోకపోతే వయసు మీరిపోతుందని ఆవిడ బాధ. ఇంగ్లీషు చదువుకున్న పిల్లల పెళ్ళి వ్యవహారం ఆవిడలో కొంత కలిగించింది. మద్రాసులో ఉన్నప్పుడే ఎవరినయినా ప్రేమించి వివాహం చేసుకుంటుందేమోనని అనుమానం వేసింది. ఎంత అడిగినా నిర్మల ఏమీ లేదని సమాధానం ఇచ్చింది మిసెస్ జగన్నాథం ముట్టుకు పరిచయాలు కల్పించి తెలిసినవాళ్ళలో యోగ్యులయిన వాళ్ళని నిర్మల కలుసుకునే ఏర్పాట్లు చేస్తూనే ఉంది. వాళ్ళందర్నీ కాదని నిర్మల ఇతన్ని పెళ్ళి చేసుకుంటాననడం ఆవిడకి ఆశ్చర్యం వేసింది. వెంకటరమణని నిర్మల కలుసుకున్నది పార్టీల్లో కాదు. అతన్ని డిన్నర్కి జడ్జిగారింటో పార్టీలకి ఎప్పుడూ పిలవలేదు. వెంకటరమణమీద ఏర్పడ్డ అభిమానంవల్ల జగన్నాథం అతన్ని పిలిచి ఎప్పుడయినా ప్రోత్సహిస్తూ ఉండేవాడు. వెంకటరమణ ఏదైనా పనిపడితే జడ్జిగారింటికి వెళుతూండేవాడు. ఒకసారి వెళ్ళినప్పుడు నిర్మలని కలుసుకున్నాడు. ఆమె అతని ఎంతో ఆకర్షించింది అప్పట్నుంచి ఆమెతో మాటాడడంకోసం తరుచూ జడ్జిగారింటికి వెళ్ళడం మొదలుపెట్టేడు. కొంతకాలానికే వాళ్ళ స్నేహం ప్రేమగా మారి పెళ్ళి చేసుకోడానికి నిశ్చయం చేసుకున్నాడు.

"ఇద్దరికీ ఇష్టమయితే నాకు ఇష్టమే," అన్నాడు జగన్నాథం. మిసెస్ జగన్నాథానికి ఇష్టం లేదు. తిక్కలవాడని, తన మాటకొరకు అల్లుడిమీద ఉన్నా ఈ పెళ్ళికి అడ్డు చెప్పలేదు. ఆవిడకి కావలసింది కూతురికి నచ్చడం, డబ్బుండడం. వెంకటరమణకి కొద్దో గొప్పో ఆస్తి ఉంది. ప్రాక్టీసులో ప్రవేశించి నాలుగేళ్ళయినా నిండకుండానే బోలెడు సంపాదిస్తున్నాడు. చాలా తెలివయినవాడని జగన్నాథం ఎప్పుడూ చెబుతూనే ఉన్నాడు. అంతకు మించి అప్పుడు ఆవిడ ఆలోచించలేదు. ఇప్పుడు కూతురు అకస్మాత్తుగా మొగుడికి త్యాగం మాటిమ రాయటంతో ఆవిడలో మనసులేని శంకలు బయల్దేరాయి. వెంకటరమణ సంపాదనతో సంసారం గడవడం లేదేమో? నిర్మలకి అతనితో సామరస్యం కుదరడం లేదేమో? చిన్న ఊళ్ళో నిర్మల ఉండలేక పోతూందేమో? ఈ ఆలో

(46 వ-పేజీ చూడండి)



"ఇంక తినలేనండి: కడుపు నిండిపోయింది."

చిత్రం: జే. సత్యనారాయణ.

# ఉద్యోగం

(27వ పేజీ తరువాయి) పోయింది. చేతిలో టీకప్పు బల్ల మీద పెట్టి దవల్లో ఆమె హృదయం ఆర్ద్రమై ముందుకొచ్చింది.

"పెళ్లయాక పిల్లలు లేకే ఇళ్ళకి తీగ. ఈ దవరాకి వెళ్లరామా?" అంది.

జస్టిస్ జగన్నాథం ఆమె కళ్లల్లోకి చూశాడు. విరిసిపున్న కన్నీళ్ళు అస్పష్టం గా ప్రతిఫలించింది. ఆమె మనస్సులోని అంతరార్థం గ్రహించాడు. హైకోర్టు జడ్జీ అయి హైదరాబాదు వచ్చిన ఈ మూడే ళ్లలో అలాడి ఇంటికి వచ్చే పని వడిలేగా. ఒక సారి కొత్త కాలుకి అక్కడికి వచ్చింగా. తరవాత ఏ ఒక ఆడు రావడం, పెట్టుకున్న ప్రయాణం పడకపోవడం జరి గింది.

"ఏదో జబ్బుగా," అన్నాడు జస్టిస్ జగ న్నాథం.

"మీరు తెలుసుకుంటే ఏమయినా సాధించ గలిగిన శక్తి చెప్పలేదూ?" అన్నాడు రంగారావ్.

"మీరు కూడా రావాలిసిందే. ఆ ప్రాంతంలో ఉండే హోటల్లోకి, బజార్లోకి పోతున్నా సాయంగా ఉంటుంది," అంది మిసెస్ జగ న్నాథం.

"సాంకేతిక మంది ఇంకేమీ ఉండదు గదా. అప్పుడు నేను ఇక్కడ్నుంచి ఒక్కొక్కటీ కూడా కదలడానికి వీల్లేదు," అన్నాడు రంగారావ్.

"మా అమ్మాయి కూడా మీకు ఆనందించింది దండి." అంది మిసెస్ రంగారావ్.

* * *


అప్పుడే జస్టిస్ జగన్నాథానికి ఎదో ప్రతిఫలించిన మార్పు కనిపించింది. ఎంత ప్రయత్నించినా కోర్టులో అంతా పట్టు లేదు. ఎదో మార్పు, ఎదో కలత అంతే. వెంకటరమణ తో మాట్లాడాలని ఆఫీసు గదికి వెళ్ళాడు జస్టిస్ జగన్నాథం. వెంకట రమణ తల వంచి కాగితాలు రాసుకుంటు న్నాడు. ఒక గుమాస్తా బయట వరండాలో దగ్గు తింటున్నాడు. అంతా ప్రశాం తంగా నిశ్శబ్దంగా ఉంది. ఆ శబ్దం ఆశ్చర్యం వేసింది. వెంటనే ఆ వాతావరణం ఏమయి పోయిందో అతని అనుభవంలో. ఆను గొడ వేస్తూ, రాస్తూ, నవ్వుతూ ఎక్కడికి జస్టిస్ జగన్నాథానికి పేరు కోపలేక వెళ్ళి బుద్ధి కాలేదు. తిరిగి వెళ్ళి పోయాడు.

ఇంటిదగ్గిర పాంచజన్య ఆయన కోసం కాచుకుని ఉన్నాడు. అతన్ని చూడ గానే ఆయన మొహం వికసించింది. వచ్చిన కొత్తల సంగతులు చెప్పుకున్నారు. ఆ ముసలి జరిగిన ప్రతిష్ట లాగా మెలకువ లో నేనూ, ఆటలా గురించి విన్నారు. ఆఖరికి రెండు ముచ్చటించి మాట్లాడు కున్నారు. తరవాత వెంకటరమణ ప్రసక్తి వచ్చింది.

"ఇంకా పాపం అంత తేజమూ కోని మనవాడు ఒక వారికి పడుతున్నాడు." అన్నాడు పాంచజన్య.

"అప్పుడు లేకుండా పంపేసి ఏం లాభం,"


ప్రతి ఉదయము ఉత్సాహముతో మేల్కొనండి




క్రొత్తగా వృద్ధిపొందింపబడిన స్టేర్న్స్

బై-కొలేట్స్

లాగగానే వచ్చే స్ట్రిప్ ప్యాకింగులో ఇప్పుడు దొరకుచున్నది.

మార్టిన్ అండ్ హారిస్ ప్రైవేట్ లిమిటెడ్


కలకత్తా—బొంబాయి—న్యూఢిల్లీ—మద్రాసు

[MH/P/6P.]

PAKCO ప్యాకో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్, హెవీ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయు ప్రారంభించుటకు తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన వడక
* దీర్ఘమైన నిర్మాణం
* తక్కువ మన్నిక
* అత్యంతంగా పనిచేయును



* లాక్ ట్రాన్స్‌మిషన్లు, ఇంజన్ పరికరములు

మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు :

Grams : "LAMP"

K. S. SHIVJI & CO., (Estd. 1903)

Phone : 3617

పోస్టు బాక్సు నెం. 8. 178 79 (బాక్స్, మద్రాసు-1

అన్నాడు జస్టిస్ జగన్నాథం.

"అతను నోటనే సంపాదించక పోతే వస్తుందా లా ?"

"అలా కాదు. అయినా ఈ తాపత్రయం అంతా డబ్బుకోసమే కదా."

"అదే వోస్తుంది డబ్బు నెమ్మదిగా. పెళ్లి పుణ్యమూ అని పొగరూ, దురుసుతనం తగ్గాయి. క్రమంగా అన్నీ అలవడతాయి" అన్నాడు సాంబశివయ్య.

జస్టిస్ జగన్నాథం మెదడులో చర-చినట్టయింది. సాంబశివయ్య వెళ్లి వస్తానన్న మాటలు సరిగా వినిపించుకోనే లేదు. అతను చెప్పిన విషయాల గురించి ఆలోచించడంలో మునిగిపోయాడు.

ఇలా జరుగుతుందనే భయం జస్టిస్ జగన్నాథానికి మొదటినుంచీ ఉంది. అప్పుడు ఉద్రేకంలో బాగా ఆలోచించకుండా పెళ్లి చేసుకుంది నిర్మల. ఆమె సంస్కారం వెంకటరమణ సంస్కారానికి భిన్నమైంది. అతని పద్ధతులు ఆమెకు సరిపడవని తనకి తెలుసు. అందుకే వెంకటరమణమీద ఎంత అభిమానమున్నా నిర్మల పెళ్లాడతానన్నప్పుడు ఆయన వెంటనే ఒప్పుకోలేదు. ఇప్పుడు తన సందేహాలన్నీ నిజరూపం దాలుస్తున్నాయి. వెంకటరమణలో ఉన్నదని నమ్మి, తను ఎంతో కాలంగా పరిశోధిస్తున్న ప్రత్యేకతని, ప్రతిభని, ప్రజ్ఞని సాంబశివయ్య యథాలాపంగా "పొగరు" "దురుసు తనం" అన్నాడు. తను ఆత్మవిశ్వాసం అంటాడు, ఓటమి అంగీకరించలేని గుండె నిబ్బరం, కార్యసాఫల్యం కోసం పూనిన దీక్ష. వెంకటరమణ ఆడంబరం, ప్రచారం లక్ష్యసిద్ధికి పునాదులు. అతను ప్రతికక్షులమీద చూపించే నిర్లక్ష్యం, కోపం, అసహ్యం కార్యసాధనకి మెట్లు. నిర్మల వెంకటరమణని అర్థం చేసుకోలేదు. స్వార్థంతో అతన్ని తన పద్ధతుల్లోకి తీసుకురావడానికి ప్రయత్నించింది. ఈ ఘర్షణలో అతని ప్రత్యేకత అంతరించిపోయింది. అనాలోచితంగా అతని వ్యక్తిత్వ ధ్వంసం చేసింది నిర్మల. ఇప్పటికయినా మించిపోయిందేమీ లేదు. కూతురికి అంతా విపులంగా బోధించాలి.

"నిర్మల్" అని పిలిచాడు.

నిర్మల వచ్చింది.

"నిన్నొక మాట అడగాలనుకొంటున్నాను."

నిర్మల మాట్లాడలేదు.

"వెంకట్ ప్రాక్టీసు ఎలా ఉంది?"

నిర్మల కళ్లల్లో నీళ్ళు తిరిగాయి. పక్కకి తిరిగి విదిలించుకుంది.

"ఇదంతా నువ్వు చేసుకున్నదే" అందామనుకున్నాడు.

"ఏమన్నా వోస్తూందా?" అన్నాడు.

"మునుపటి లాగా లేదు," అంది నిర్మల.

"ఏం?" అన్నాడు.

"ఏమో—"

"వరసయ్యా, రాఘవులూ కేసులు తీసుకు రావడం లేదా?" జస్టిస్ జగన్నాథం విసుగుతో కుదించుకుపోయి అడిగాడు. ఆయనకి టౌట్లు— కోర్టు పక్షులు— అంటే అసహ్యం. అయినా అల్లుడి పద్ధతులకి అడ్డుతగలడం ఇష్టంలేక చూసీ చూడనట్టు ఊరుకున్నాడు.

"ఇప్పుడు వాళ్ళని చేర్చడం లేదు." అంది నిర్మల.

"ఏం?"

"ఏమో—"

తరవాత ఏమడగాలో ఆయనకి తోచలేదు. నిర్మలే అంది.

"ఏదైనా ఉద్యోగం చూసి పెడితే బాగుంటుంది."

"ఉద్యోగం ఎందుకు నిర్మల్" అన్నాడు జస్టిస్ జగన్నాథం.

"ఎంత కాలం ఉన్నది తింటూ కూర్చోవడం?"

"అసలేమీ రావడం లేదా?"

"మునపటిలాగా ప్రయత్నం చేస్తున్నట్లు లేదు."

"నువ్వు అతని పనిలో జోక్యం చేసుకోకూడదు నిర్మల్" అన్నాడు జస్టిస్ జగన్నాథం.

"నేనేం చేశాను?"

"వెంకట్ పద్ధతులు మార్చడానికి ప్రయత్నించకూడదు."

"ఏపద్ధతయితే నాకెందుకు, ఇంత సంపాదించి పడేయ్యమంటాను. అంతే. ఇప్పుడు ఇద్దరమే కాదుగా, పాపతో కలిసి ముగ్గురం"

"ఔను" అన్నాడు జస్టిస్ జగన్నాథం.

"నాకంతా అయోమయంగా ఉంది. వెంకట్ ఇలా మారిపోతాడనుకోలేదు" అంది నిర్మల.

అప్పుడే వెంకటరమణ ఆఫీసు నుంచి వచ్చాడు.

"నేను భోజనాలసంగతి చూస్తాను" అని నిర్మల వెళ్లిపోయింది. వెంకటరమణ మామగారితో కబుర్లలోకిదిగాడు.

"ప్రాక్టీసు ఎలా ఉంది?" జస్టిస్ జగన్నాథం అడిగాడు.

"బాగానే ఉంది" అన్నాడు వెంకటరమణ.

"ఎంతవస్తూంది?"

"ఖర్చులే రావడం లేదు."

"ఏం?"

"ఇప్పుడు మేజిస్ట్రేట్ కోర్టుకి వెళ్ళడం లేదు. ప్రొహిబిషన్ కేసులన్నీ వదిలేశాను" అన్నాడు వెంకటరమణ.

"నీపని చాలమటుకు యస్. యస్. యమ్. కోర్టులో నేకదా. అక్కడికి వెళ్ళక పోతే ఎలా?" జస్టిస్ జగన్నాథం అడిగాడు.

"ఇక్కడ కోర్టుల్లో వాతావరణం నాకు సరిపడడం లేదు. హైదరాబాదు వొచ్చేదామనుకుంటున్నాను" మునుపు వెంకటరమణ ఇలా మాట్లాడితే జస్టిస్ జగన్నాథం ఆశ్చర్యపోయేవాడు. ఇప్పుడు ఈమాటలు అతని నోటికి అతికినట్టు సరిపోయాయి. వెంకటరమణ రూపులోనూ రీతిలోనూ కూడా ఎంతో మారిపోయాడు. సౌమ్యత, నెమ్మది అలవడ్డాయి.

"ఇక్కడి వాతావరణానికేమొచ్చింది?" అన్నాడు జస్టిస్ జగన్నాథం.

"మీరు జడ్జీగా బెంచీమీద కూచుంటారు కాబట్టి మా పాట్లు తెలియవు. నానాగడ్డీ కరిచి, అన్నిరకాలవాళ్ళనీ పట్టుకుని పాకులాడాలి మేం. నేనిన్నాళ్లు పనిసంపాదించడానికి ఎన్ని అవతారాలు ఎత్తానో తెలిస్తే మీకు అసహ్యం వేస్తుంది" అన్నాడు వెంకటరమణ.

తనకి తెలిసిన విషయాలు గుప్తంగా ఉంచడమే ఉత్తమం అనిపించింది జస్టిస్ జగన్నాథానికి.

మళ్ళీ వెంకటరమణ అన్నాడు.

"పాపం, నిర్మల్ మాత్రం ఎంతకాలం నాకోసం ఇక్కడపడి మగ్గుతుంది. తనకోసమైనా హైదరాబాదు వచ్చెయ్యాలి."

నిర్మల వొచ్చి భోజనానికి లేవమంది. జస్టిస్ జగన్నాథం తరవాత తింటానన్నాడు.

ఆయనకిప్పుడు పరిస్థితి అర్థమైంది. ఇందులో నిర్మల తప్పు లేదు. ఆమె వెంకటరమణని మార్చడానికి ప్రయత్నించనూ లేదు. అతని మార్పు స్వయంకృతం; నిర్మలమీది ప్రేమవల్లా, ఆమె సంస్కారంమీద గౌరవంవల్లా తన నాగరికత, సంస్కారంమీద చిన్నచూపువల్లా పుట్టింది. ఈ మార్పులో అతని ప్రత్యేక ప్రతిభ అడుగంటిపోయింది. తిరిగి తెచ్చుకోడానికి ప్రయత్నించమని చెప్పి ప్రయోజనం లేదు; చెప్పినా వింటాడనే ఆశ లేదు; విన్నా అది వస్తుందనే నమ్మకమూ లేదు.

జస్టిస్ జగన్నాథం కుర్చీలోనుంచి లేచి భోజనాలగదిలోకి వెళ్లాడు. వెంకటరమణ భోజనం అయిపోయింది. నిర్మల ఏవో సర్దుతూంది.

"వెంకట్ ఎక్కడ?" ఆయన అడిగాడు.

"క్లబ్బుకి వెళ్ళిపోయారు," అంది నిర్మల.

"నిర్మల్ !—"

నిర్మల చేతిలో పళ్ళెం సైడ్ బోర్డ్ మీద పెట్టి వెనక్కి తిరిగి చూసింది.

"మీరు మాతో హైదరాబాదు వొచ్చెయ్యండి. వెంకట్‌కి ఉద్యోగం కోసం ప్రయత్నం చేద్దాం." అన్నాడు జస్టిస్ జగన్నాథం. ★